

అన్న క్యాంటీన్‌లో పరిశీలన

నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో సూచించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ క్యాంటీన్ నిర్వాహకులను ఆదేశించారు. పాత మున్సిపల్ కార్యాలయం అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యత, ప్రమాణాలను పరిశీలించారు. సురక్షిత తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని క్యాంటీన్ నిర్వహకులకు సూచించారు. అనంతరం పరమేశ్వరి నగర్ ప్రాంతం ప్రధాన మార్గంలోని చికెన్ షాపులను కమిషనర్ తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలను ఉల్లంఘించిన కారణంగా షాపులకు జరిమానాలు విధించారు.

అన్నక్యాంటీన్‌లో పరిశీలిస్తున్న కమిషనర్

కార్మిక చట్టాల అమలు కోసం ఉద్యమాలు

సిఐటియు నగర కమిటీ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని, అందుకోసం ఉద్యమిస్తామని సిఐటియు నగర అధ్యక్షుడు ఎ శ్రీనివాసులు, కార్యదర్శి జి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం బాలాజీ నగర్ లోని సిఐటియు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం నగరంలోని జెసి భవన్ లో జరిగిన సిఐటియు నగర11వ మహాసభ జరిగిందన్నారు. ఈ మహాసభలో గత మూడేళ్లలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలు, సాధించిన విజయాలపై సమీక్షించామన్నారు. అనంతరం 46 మందితో కొత్త కమిటీని, 13 మంది ఆఫీస్ బేరర్ల కమిటీని ఎన్నుకున్నామన్నారు. అధ్యక్షుడిగా ఎ శ్రీనివాసులు, కార్యదర్శిగా జి నాగేశ్వరరావు, ట్రెజరర్‌గా బి రాంబాబుతోపాటు సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారన్నారు.ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ముమ్మరం చేయాలని తీర్మానిం చుకున్నామన్నారు. ముఖ్యంగా స్కీం వర్కర్లను, మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని, వారికి వేతనాలు పెంచడం, సంక్షేమ పథకాలు అమలు చేయడం, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేయడం వంటి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని తీర్మానించామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, కోశాధికారి బి.రాంబాబు, సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ కాయంబు శ్రీనివాసులు, ఎ కామాక్షమ్మ, జి.కామాక్షమ్మ, పి.సూర్యనారాయణ, ఎం.అశోక్, ఎస్.బాబురావు, సిహెచ్ దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దాడిచేసినవారిని శిక్షించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్) లో విధులు నిర్వహిస్తున్న మేల్ నర్సింగ్ స్టాఫ్ పై వైద్య విద్యనభ్యసిస్తున్న పీజలు, జూనియర్ డాక్టర్లు దాడికి పాల్పడటం అమానుషమని, ఈ ఘటనపై జిల్లా అధికార యంత్రాంగంతో పాటు హాస్పిటల్ అభివద్ధి కమిటీ స్పందించి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ స్టాఫ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం జిజిహెచ్‌లోని అభివృద్ధి కమిటీ చైర్మన్ మడపర్తి శ్రీనివాసులు, సభ్యుడు దారా మల్లిని కలిసిన స్ట్రగుల్ కమిటీ సభ్యులు తమ సహచర సిబ్బందిపై దాడి జరిగి తీరును వివరించి వైద్యవిద్యనభ్యసించిన అనంతరం అనారోగ్యంతో వైద్యచికిత్సల నిమిత్తం వచ్చే వారికి ఎటువంటి వైద్యసేవలందిస్తారో ఒక్క సారి ఆలోచన చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోనే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ స్టాఫ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ నేతలు సత్యవతి, రూతు పాల్గొన్నారు.

పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో

రామాయపట్నం ఏరియా అభివృద్ధి : కలెక్టర్

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

పోర్టు ఆధారిత పరిశ్రమల రాకతో రామాయపట్నం పరిసర ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని, అందులో భాగంగానే భూములిచ్చిన రైతుల కుటుంబాలకు అండగా ఉంటూ స్థానిక యువత ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కషి చేస్తుందని కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమకు సంబంధించిన భూసేకరణలో భూములు కోల్పోయిన కుటుంబాల్లోని మొత్తం 73 మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్‌తోపాటు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశి, ఇండోసోల్ సిఒఒ బాలచందర్ కష్ణన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములిచ్చిన రైతు కుటుంబాల్లోని యువతకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించి వారికి తోడుగా ఉంటామన్నారు. ఇండోసోల్, బిపిసిఎల్ కంపెనీల ఏర్పాటుతో పెద్దఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం ఇండోసోల్ కంపెనీలో స్థానికులకు 73 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, ప్రతినెలా యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడినట్లు చెప్పారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా సిఎం చంద్రబాబునాయుడు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగు తున్నారన్నారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి మాట్లాడుతూ ఏ దేశంలో చూసినా పోర్టు ఆధారిత పరిశ్రమలు ఉన్నచోటే అభివద్ధి జరిగిందని గుర్తు చేశారు.

ఉద్యోగ నియామకపత్రాలు అందజేస్తున్న దృశ్యం

అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి

స్థానిక యువతీ యువకులు ఉద్యోగాల కోసం తమ దరఖాస్తులను కంపెనీ కార్యాలయంలో గానీ, కంపెనీ ఈమెయిల్‌కు గానీ పంపాలని ఇండోసోల్ కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు సూచించారు..కంపెనీ కార్పొరేట్ ప్రొఫైల్ ను కలెక్టర్, ఎంఎల్ఎ ఆవిష్కరించారు. ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె బాలచందర్ కష్ణన్, బి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్‌మెంటు అధికారి అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

నిడిగుంట అరుణ అరెస్ట్

14 రోజుల రిమాండ్ - ఒంగోలు జైలుకు తరలింపు

ప్రజాశక్తి కోవూరు

నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన నిడిగుంట అరుణను కోవూరు పోలీసులు అరెస్ట్ చేశారు. జీవిత ఖైదు శ్రీకాంత్ పెరోల్ విషయంలో వివాదం ఎదుర్కొంటున్న ఆమెను మంగళవారం రాత్రి అద్దంకి టోల్ ప్లాజా వద్ద అరెస్ట్ చేశారు. తాను నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ యజమానికి బెదిరించి తనకు రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేసిన విషయంలో ఆమెను కోవూరు పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్ర హోంమంత్రి అనిత, ఎస్పి జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం అరుణ తోపాటు వేణు,రాజా, అప్సర్,ముసబీర్, గణేష్, ఎలీషా ఉండగా, వారిలో ఆఫ్సార్,ముసబీర్, గణేష్,లు పరారీలో ఉన్నారు .అరెస్ట్ చేసిన వారిని నెల్లూరు కోర్టులో హాజరు పరిచారు. .ఆమెకు న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. తొలుత కావలి సబ్ జైలుకు తరలించారు. అక్కడ మహిళలకు సరైన సదుపాయాలు లేకపోవడంతో అక్కడ నుంచి ఒంగోలు జైలుకు తీసుకెళ్లారు. శ్రీకాంత్‌ను తిరుపతి రూయా ఆసుపత్రికు తీసుకెళ్లిన సమయంలో విధులు నిర్వహించిన ముగ్గురు ఎఆర్ కానిస్టేబుళ్లను ఎస్పి సస్పెండ్ చేసినట్లు తెలిసింది. విధులు నిర్వహించే సమయంలో నిర్లక్ష్యంగా ఉన్నారని, ఖైదీని స్వేచ్ఛగా వదిలేశారనే విషయం బయట పడడంతో ఈ మేరకు వారిపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

నిడిగుంట అరుణను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

వికలాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : కూటమి సర్కారు తొలగిస్తున్న పెన్షన్ వెంటనే పునరుద్ధరించాలని, వికలాంగులను టార్గెట్గా చేసుకొని ఎడాపెడా పెన్షన్ లను తొలగించడం సరికాదని కందుకూరు నియోజకవర్గ వైసిపి వికలాంగుల విభాగం అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. సదరం సర్టిఫికెట్లు గతంలో ప్రభుత్వ వైద్యులే పరీక్షలు చేసి వైకల్యాన్ని నిర్ధారిస్తూ ధ్రువీకరించి సర్టిఫికెట్లు మంజూరు చేస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం కోతలు పెట్టి శాతాన్ని తగ్గించి పెన్షన్ లను తగ్గించుకునే ప్రయత్నం చేస్తుందన్నారు.ఇది సరికాదన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

విధి నిర్వహణలో అంకితభావంతో మెలగటం, కృషి, పట్టుదల వంటి వాటికి కొలమానమే 'అవార్డు' అని విద్యుత్తు సంస్థ జిల్లా సూపరింటిండింగ్ ఇంజనీర్ వి.విజయన్ అన్నారు. బుధవారం నగరంలోని విద్యుత్తు భవన్‌లో ఇటీవల నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తిరుపతి లోని కార్పొరేట్ కార్యాలయం, కలెక్టరేట్ నుంచి అవార్డులు అందుకున్న అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం నుంచి అవార్డులు తీసుకున్న అధికారులనుద్దేశించి మాట్లాడుతూ అవార్డులు తీసుకోవడంతో మరింత బాధ్యతతో, నిబద్ధతతో పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నారు. అవార్డులందరుకున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టౌన్) శ్రీధర్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కావలి) బెనర్జీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కోవూరు) రమేష్ చౌదరి , ఏకె నగర్ సబ్‌డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ప్రొటెక్షన్) పవన్ లను ప్రత్యేక అభినందనలు తెలిపారు. నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాల చంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి, పరందామయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సునీల్, కిరణ్, మధు, ప్రభాకర్, మునీంద్ర పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కమిషనర్ నందన్

'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ప్రాజెక్టు పనులు వేగవంతం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తెస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు.నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో స్మార్ట్ స్ట్రీట్ బజార్ లబ్ధిదారులు, మెప్మా విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి నారాయణ ఆలోచనలతో మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ పైలెట్ ప్రాజెక్టును అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయనున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, సెక్రటరీ శ్రీలక్ష్మి, మెప్మా విభాగం ఏ. ఓ.సుధాకర్, ఎన్.జి.ఓ.మిశ్రా అధికారులు ఉన్నారు.

'కాకాణి'కి స్వాగతం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు సెంట్రల్ జై లు నుంచి బుధవారం విడుదల అయ్యారు. తోటపల్లిగూడూరు మండల వైసీపీ నాయ కులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మాజీ మంత్రి గోవ ర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. విజయ డైయిరీ రాష్ట్ర మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, తలమంచి సురేంద్ర బాబు త దితరులు గోవర్ధన్ రెడ్డికి పూలమాల వేసి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికినవారిలో ఉన్నారు.

'ప్రకాశం'కలెక్టర్‌ను కలిసిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు సబ్ కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన హిమవంశీ బుధవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సార్‌యాని మర్యాదపుడకంగా కలిశారు. కందుకూరి సబ్ కలెక్టర్ గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన హిమవంశీ కలెక్టర్ కలిసి మాట్లాడటం జరిగింది.

సబ్ కలెక్టర్‌కు సన్మానం

కొండాపురం మండల టిడిపి కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కందుకూరు రెవన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ దామోర హిమ వంశీని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు

ఆక్వాను వ్యవసాయ సాగుగా గుర్తించాలి

23న రొయ్యల రైతుల సమావేశం - ఏపి రైతు సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రంగాన్ని వ్యవసాయ రంగంగా గుర్తించాలని, గతంలో లాగానే కౌంటింగ్ పద్ధతిలో రొయ్యల ధర నిర్ణయించి ఎక్స్పోర్టర్స్ ట్రేడర్స్‌లతో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు మాట్లాడారు. అమెరికా సుంకాల పెంపుదల చేస్తూ తీసుకున్న నిర్ణయం వల్ల జిల్లా కు చెందిన రొయ్యల సాగుబడి చేసే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఎంపెడా సంస్థ ద్వారా కౌంటర్ గ్యారెంటీ ఇచ్చి ఆక్వా ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.అమెరికా అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయం వల్ల రొయ్యల సాగుకే ప్రమాదం ఏర్పడనున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రధాని అమెరికా అధ్యక్షుడితో చర్చలు నిర్వహించాలన్నారు. అమెరికా విధించిన అంక్షలను తిప్పికొట్టేందుకు అంతర్జాతీయ సహకారం తీసుకోవాలన్నారు.ఈ సమస్యలన్నింటిపై చర్చలు నిర్వహించి భవిష్యత్తు కర్తవ్యాన్ని రూపొందించుకొనేందుకు ఈ నెల 23వ తేదిన జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రొయ్యల రైతుల సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశానికి రొయ్యల పంట సాగుబడి చేస్తున్న రైతులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సహాయ కార్యదర్శి గోపసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ఎంఎల్ఎపై హత్యాయత్నం కేసులో

ఐదుగురిపై కేసు నమోదు

ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-కావలి : కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి పై హత్యాయత్నం కేసులో జలదంకి పోలీసులు ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఇస్సారపు వేణు, గోళ్ల వినోద్ కుమార్‌లను అరెస్ట్ చేసినట్లు కావలి డి.ఎస్.పి శ్రీధర్ తెలిపారు. బుధవారం డిఎస్‌పి తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంగళవారం జలదంకి మండలం, గట్టుపల్లి రెవెన్యూలోని " గురు రాఘవేంద్ర స్టోన్ క్రషర్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సొంగ ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన నిందితులను అరెస్టు చేశామన్నారు. ఈ నెల 19 న మధ్యాహ్నం 11.45గంటలకు కావలి మాజీ ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తనకు రాజకీయ ప్రత్యర్థి అయిన ప్రస్తుత కావలి ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డిని అడ్డుతొలగించుకునే ఉద్దేశ్యంతో ఎంఎల్ఎ ' గురు రాఘవేంద్ర స్టోన్ క్రషర్ వద్దకు వస్తారనే సమాచారం మేరకు నిందితులు ఇస్సారపు వేణు, గోళ్ల వినోద్ కుమార్,దామెర్ల శ్రావణ్ కుమార్, ఆత్మకూరు రాజేష్‌ల ద్వారా డ్రోన్ సహకారంతో కృష్ణారెడ్డి రాకను గమనిస్తున్నారన్నారు. దానిని పసిగట్టిన సొంగ ఏడుకొండలు , క్రషర్‌లో పనిచేసే కొందరు వ్యక్తులు కలిసి డ్రోన్‌తో పరిశీలించేవారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. దీంతో వారిపై దాడి చేసి పారిపోయారు. ఈ నేపథ్యంలో బాధితులు జలదంకి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జలదంకి ఎస్. ఐ. ఉమా శంకర్ కేసు నమోదు చేశారు. ఆ ఇద్దరు నిందితులను జలదంకి మండలం, జమ్మల పాలెం వద్ద అరెస్ట్ చేశామని వివరించారు.ఈ కేసులో మాజీ ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఏ.5 గా ఉన్నట్లు డి.ఎస్.పి. తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

జైలు నుంచి 'కాకాణి' విడుదల

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి బుధవారం విడుదలయ్యారు. అక్రమ మైనింగ్ కేసులో హైకోర్టు ఆయనకు ఈనెల 18న షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం విడుదల కావాల్సి ఉంది. విడుదలకు సమయం ముగియడంతో ఆయన బుధవారం విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన కాకాణికి జైలు వద్ద ఎంఎల్‌సిలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేరీగా మురళీధర్, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిలివేటి సంజీవయ్య, మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత తో పాటు వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు.

ఎంఎల్ఎ 'ఇంటూరి' పూజలు

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడులోని ప్రముఖ దేవాలయమైన వేణుగోపాలస్వామి వారి నూతన రథం తయారీ పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ప్రారం భించారు. ఎంఎల్ఎ ఇంటూరికి వేద పండితులు, ఆలయ అధికారులు, భక్తులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. నూతన రథం తయారీ పూజా కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి వి. శ్రీనివాస్ శ్రీ, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరి పార్టీ నాయకులు అంచుపోగు వాసు అమ్మనబ్రోలు రమేష్ అమ్మనబ్రోలు మాధవ పెద్దినేని కొండపనాయుడు ఓగుబోయిన యానాది, మద్దసాని మహేంద్ర ఖాదర్ బాషా చింతల సింగయ్య ఉన్నారు.

రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

రాజీవ్‌గాంధీకి నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు : ఇందిరా భవన్ లో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నగరంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆధునిక భారత నిర్మాత, మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలను కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంజయ్ కుమార్ ప్రశంసించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నారపు రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి సూచన మేరకు జరిగిన సభలో, జాతీయ విద్యా విధానం, సాంకేతిక విద్య, టెక్నాలజీ అభివద్ధిలో రాజీవ్ గాంధీ పాత్రను గుర్తుచేశారు. ధనుంజయ్, హనీఫ్, ఖాదర్ భాషా, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు సీజ్

ప్రజాశక్తి-కందుకూరు : కమిషనర్ కె అనూష ఆధ్వర్యం లో సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు కందుకూరు పట్టణలోని కోవూరు రోడ్డు,ఆర్‌టిసి బస్ స్టాండ్ ఏరియా, కనిగిరి రోడ్డు , పామూరు రోడ్డు నందు గల సింగిల్ ప్లాస్టిక్ కవర్లు వాడకంపై తోపుడు బండ్ల వాళ్ళ దగ్గర , హెూటల్స్ లోఉన్న 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లు ను సీజ్ చేయడం తో పాటు, జరిమానాలు విధించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల కలిగే నష్టాలు గురించి షాప్ యజమానులకు వివరించారు.

ఎర్రచందనం దుంగలు పట్టివేత

ప్రజాశక్తి-కావలి : కావలి ముసునూరు టోల్ ప్లాజా వద్ద బుధవారం రాత్రి తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసులు ఎర్రచందనం లోడుతో వెళుతున్న లారీని పట్టుకున్నారు. సమాచారం మేరకు లారీని వెంబడించి లోడు లారీని తిరుపతికి తరలించుకుని వెళ్లారు.

సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -నెల్లూరు

ఒంగోలులో ఈనెల 23-25 వరకు జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలకు అధికసంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి అరిగెలసాయి పిలుపు నిచ్చారు. బుధవారం నగరంలోని సిపిఐ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పి మాలకొండయ్య, కే వినోదమ్మ, ఎస్కే మస్తాన్ ఎస్.కె మున్న, పి శంకర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసిని పరిరక్షించాలి

ప్రజాశక్తి కందుకూరు

ఎల్ఐసి సంస్థ ను కాపాడాలని, ఏజెంట్లు ను రక్షించాలనే నినాదంతో ఎల్ఐసి ఏజెంట్లు యూనియన్,ఏఓఐ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం కందుకూరు ఎల్ఐసి కార్యాలయం ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్పొరేషన్ అంగీకరించిన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, వృత్తి పన్నును రద్దు చేయాలని, జిఎస్టిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఓఐ యూనియన్ కందుకూరు బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బత్తిన మధుసూదన్ రావు, ట్రెజరర్ చీదళ్ళ పిచ్చయ్య, ఉపాధ్యక్షులు రాజేశ్వరాచారి, సింగయ్య సత్యానారాయణ, ప్రసాద్, రమేష్ ఉన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కమీషనర్, ఆర్‌డిఒ, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిర్వహించారు. గణేష్ ఘాట్ లో గణేష్ నిమజ్జనానికి ప్రణాళికతో సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ సలహాలను తీసుకుకొని ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కోటంరెడ్డి అన్నారు. ఈ సంవత్సరం గణేష్ నిమజ్జనాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బయ్యా శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు సురేంద్ర రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, పిట్టి సత్య నాగేశ్వర రావు, వేలూరు మహేష్, ఉచ్చి భువనేశ్వర్

ఉచిత బస్సు ప్రయాణం

కోవూరు మహిళలకు అందని జాబిలి..

ప్రజాశక్తి-కోవూరు: ఉభయ తెలుగు రాష్ట్రాల మహిళలు ఉచితబస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకుని ఉత్సాహంగా ఉల్లాసంగా ప్రయాణాలు చేస్తున్న తరుణంలో కోవూరు, పరిసర గ్రామమహిళలకు మాత్రం ప్రభుత్వం అందించిన ఉచిత బస్సు ప్రయాణం అందని జాబిలి లా ఉండిపోయింది.

ఎన్నో ఏళ్ళుగా కోవూరు ప్రజలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం అందుబాటులోకి రావడం లేదు. మండల కేంద్రమైన కోవూరు నుండి నిత్యం ఎందరో మహిళలు విద్య, ఉద్యోగ, వ్యాపార దృష్ట్యా నెల్లూరు వెళ్లి వస్తూ ఉంటారు.ఆర్టీసీ బస్సులు తగినన్ని ఉంటే వారు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందిపుచ్చుకుని లబ్ధి పొందగలరు. ప్రస్తుతం ఆర్టీసీ వారు నడుపుతున్న ఒక్క బస్సు ఏ రోజు తిరుగుతుందో తెలియని పరిస్థితి. అందరూ ప్రయివేటు బస్సుల పై ఆధారపడటం, ఏడు కిలోమీటర్ల దూరానికి 45నిముషాలు. కనీసం 3 ఆర్టీసీ బస్సులు నడిపిస్తే మహిళలకు ప్రయోజనం ఉంటుంది.ఆర్టీసీ ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే దిశగా నాయకులు, ప్రభుత్వాధికారులు, ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోవూరు, పరిసర గ్రామ ప్రజలు కోరుతున్నారు.

డ్రోన్ కెమెరాలతో హత్యలు చేయడం సాధ్యమా!

ప్రజాశక్తి-కావలి: డ్రోన్ కెమెరాలతో హత్యలు చేయడం సాధ్యమా? అని, సామాన్య వ్యక్తులకు హత్యలు చేయడం కుదురుతుందా? అని వైసీపీ నాయకులు ప్రశ్నించారు.బుధవారం వైసిపి కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో, వైసీపీ ముఖ్య నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కావలి పట్టణ అధ్యక్షులు, కనుమర్లపూడి నారాయణ, తదితర నాయకులు మాట్లాడారు. మంగళ వారం జలదంకి మండలం అన్నవరం గ్రామంలోవైసిపి నాయకులు కృష్ణారెడ్డికి సంబంధించిన మైన్స్ లో డ్రోన్ కెమెరాతో వీడియోలు చిత్రీకరించడానికి వెళ్లిన, వైకాపా కార్యాలయంలో పనిచేస్తున్న వేణు, వినోద్ అనే ఫోటోగ్రాఫర్ ను అక్రమంగా హత్యాయత్నం కేసులో ఇరికించడం దారుణమన్నారు. వారు వీడియోలు చిత్రీకరించడానికి వెళ్ళింది వాస్తవమేనని, అక్రమ మైనింగ్ లు చేస్తున్న పరిస్థితుల్లో వారిని స్వయంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పంపించారని,వారే స్వయంగా నిన్న ఒ మీడియాకు ఇచ్చిన డిబేట్ లో తెలియజేశారన్నారు. 2009 నుండి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రాజకీయాలు ప్రస్థానం ప్రారంభమైందని, అప్పటినుండి వారు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా కావలి పట్టణాన్ని కావలినియోజకవర్గాన్ని పాలించారని గతంలో ఎన్నడూ లేనటువంటి విష సంస్కృతిని నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభోధాలు ఒకదన్నర సంవత్సరం నుండి అక్రమ కేసులు, రౌడీయిజం, గుండాయిజం తో కావలి నియోజక ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. చట్టాన్ని వారి చేతిలోకి తీసుకొని చదరంగం ఆడే కథలు చెబుతున్నారన్నారు. డ్రోన్ కెమెరాలతో హత్యలు ఎప్పుడైనా చేస్తారా అధికారులు కూడా ఈ విధంగా నకమమాన నిర్ధారించాలని ప్రజల పట్ల ప్రజలకు విశ్వాసం నేడ చేయాలని వారు కోరారు. తప్పుడు కేసులు అక్రమ కేసులకు స్వస్తి చెప్పాలన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు ప్రస్తుత కూటమి చేస్తున్నటువంటి హైడ్రామాలను తిప్పి కొట్టారు. గతంలో ఇక్కడ ఉన్నటువంటి వారే నేడు మరల ఆ పార్టీలో చేరి కావలి గ్రామాలు క్రియేట్ చేస్తున్నారన్నారు.

కేన్సర్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: కావలి మద్దూరుపాడులోని డివిఐఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ది ఫూర్ పీపుల్స్ వలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ప్రముఖ ఆంకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ హరిప్రియ విద్యార్థులకు కేన్సర్ వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. శరీరంలోని కణాలు అసాధారణంగా పెరిగి విభజన చెంది,శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించే కేన్సర్ గా ఏర్పడు తుందన్నారు. శరీరంలో వివిధ రకాల కేన్సర్లను కలిగి ఉంటున్నారని, సాధారణంగా శరీరంలో కణాలు ఒక క్రమ పద్ధతిలో పెరిగి విభజించ బడతాయన్నారు.

డివిఐఎస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు మాట్లాడుతూ కేన్సర్ ను నివారించడానికి దానినుండి ప్రమాదాన్ని తగ్గించడానికి, ధూమపానంకు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి, సూర్యుని నుండి మిమ్మల్ని మీరు రక్షించు కోవడం,రోగనిరోధక శక్తిని పెంచు కోవడం, క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. ది పూర్ పీపుల్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు చిన్న మాట్లాడుతూ పొగాకు వాడకం ద్వారా ఊపిరితిత్తులు,గొంతు, మూత్రాశయం, మూత్రపిండాలు, క్లోమం మరికొన్ని ఇతర క్యాన్సర్లకు ప్రమాదాన్నిపెంచుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డివిఐఎస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు,బీపీ,షుగర్ పరీక్షలు ఉచితంగా చేశారు.

విట్స్ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్ ద్వారా అధ్యాపకులు, విద్యార్థులందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనిల్ కుమార్ తెలియజేశారు.

మాట్లాడుతున్న డాక్టర్లు

కార్యక్రమంలో నెల్లూరుకు చెందిన ప్రముఖ మెడికవర్ వైద్యశాల ఎండీలు హృద్రోగ నిపుణులు డాక్టర్ బాలకృష్ణ, గైనకాలజిస్ట్ డాక్టర్ మన్విత అనూష, ఎమర్జెన్సీ వైద్య నిపుణులు డాక్టర్ పవన్ హాజరై విద్యార్థులు, అధ్యాపకులతో వైద్య సలహాలు అందించి సందేహాలు నివృత్తి చేశారు. సిపిఆర్ విధానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఎలా కాపాడాలో విద్యార్థులకు వివరించారు. ఈ రోజుల్లో సర్వికల్ క్యాన్సర్ అన్నివయస్సులలోని స్త్రీలను కుంగదీస్తుందని దానికి రెండు రకాల వ్యాక్సిన్లు అందు బాటులో ఉన్నాయన్నారు. వాటిని స్త్రీ పురుషులిద్దరూ తప్పనిసరిగా మూడు డోసులు వేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 500 మంది విద్యార్థులు, పదమూడు మంది అధ్యాపకులకు ఉచిత వైద్య పరీక్షలు అందించినట్లు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి వి సునీల్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు.కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన డాక్టర్ ప్రవీణ్ రెడ్డిని కళాశాల చైర్మన్ విద్యాధరకుమార్ రెడ్డి ప్రశంసించారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు కళాశాల కరస్పాండెంట్ రెడ్డి పర్యవేక్షించారు. నిర్వాహకులను అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూషరెడ్డి మరియు అకడమిక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ లిఖిత్ రెడ్డి అభినందించారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-వింజమూరు: కౌలు రైతుల సంఘం మండల మహాసభ స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, ముత్యాల గురునాధంలు హాజరయ్యారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కౌలు రైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండలంలో తొమ్మిది మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా మోహన్ రావు, ఎస్కే ఖాదర్ మస్తాన్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలంటే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేసింది.

బాలికల వసతి గృహంలో తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని బీసీ రెసిడెన్షియల్ బాలికల వసతిగృహాన్ని జిల్లా అడిషనల్ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ షేక్ ఖాదర్‌వలీ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నులి పురుగుల నివారణ ఆవశ్యకత గురించి వివరించారు.

ప్రతి ఒక్కరూ నిర్ణీత ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలను మింగించడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చునని తెలిపారు. అనంతరం ఆత్మకూరు అర్బన్ పీహెచ్ సీని తనిఖీ చేసి ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవ సందర్భంగా మలేరియా దోమను కనుగొన్న శాస్త్రవేత్త రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిబ్బంది ప్రజలకు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తగిన జాగ్రత్తలను సూచించాలన్నారు. డిప్యూటీ డెమో పాటిరెడ్డి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అర్బన్ పీహెచ్ సీ డాక్టర్ షేక్ అస్మా వైద్య సిబ్బంది ఎస్ సుధాకర్, జి రవీంద్రరెడ్డి, ప్రిన్సిపల్ రమ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్‌ను పునరుద్ధరించండి..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి వికలాంగుల పింఛన్ పథకాన్ని త్వరితగతన పునరుద్దించి పింఛన్ ను కొనసాగించాలని స్థానిక ఎంపీడీఓ పి. ప్రసన్నకుమారికి అర్జీ సమర్పించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ... గత రెండు మూడు రోజుల క్రితం 40శాతం అంతకంటే ఎక్కువ వికలాంగుల తత్వం ఉంటేనే పింఛను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాబోయే నెలలో మీరు పింఛన్ పొందుటకు అనర్హులని నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. సుమారు ఏడాది కాలం నుంచి వస్తున్న పింఛను ఇప్పుడు అర్ధాంతరంగా నిలుపుదల చేస్తామని నోటీసు జరగడం సబబు కాదన్నారు. నూతనంగా ఏర్పడినటువంటి కూటమి ప్రభుత్వం ఎలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం మంచిది కాదన్నారు.మంచి ప్రభుత్వాన్ని గొప్పలు చెప్పుకునే సిఎం వారి పింఛన్‌ను యథావిధిగా కొనసాగించాలని వారి ఆవేదనను అర్థం చేసుకోవాలని తెలియజేశారు. ఇదే విషయంపై ఫోన్ లైన్ లో ఎంపీడీఓను సంప్రదించగా, ఆమె మాట్లాడుతూ.. వారికి అతి త్వరలోనే మెడికల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. అనంతరం వారికి వికలాంగ తత్వ పరీక్షలు నిర్వహించి తద్వారా పింఛన్ మంజూరు చేస్తామన్నారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు గయాజ్, రైతు సంఘం మండల అధ్యక్షులు ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

.ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం.

గత ప్రభుత్వ హయాంలో పెన్షన్లు తీసుకుంటున్న వికలాంగులకు వచ్చే నెల నుంచి పెన్షన్ రాదంటూ మెమోలు జారీ చేయడంతో వికలాంగు పెన్షన్ దారులు బుధవారం బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వికలాంగులు మాట్లాడారు.

వికలాంగులు పింఛన్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-వింజమూరు

వికలాంగుల కోటాలో వస్తున్న పెన్షన్ ను తొలగించారని దాని వెంటనే పునర్దించాలని ఎంపీడీఓ తహశీల్దార్‌కు అర్జీలు ఇచ్చామని వింజమూరు చెందిన పలువురు వికలాంగులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల నుండి వికలాంగుల కోటాలో సదరం సర్టిఫికెట్ ఆధారంతో మాకు పెన్షన్ల మంజూరై వస్తున్నాయని కానీ ఈ మధ్యకాలంలో తొలగించారని మండల అధికార దృష్టికి తీసుకెళ్లారు పెన్షన్లను మరలా ఇవ్వాలని కోరారు.

పెన్షన్ తొలగించడం దుర్మార్గం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలో అర్హులైన వికలాంగుల పెన్షన్ లు తొలగించడం అన్యాయమని సిపిఎం ఆధ్వర్యంలో వికలాంగులతో కలిసి ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ కు వినతిపత్రం అందజేశారు.. పెన్షన్లు తొలగించిన వారందరూ వారి వ్యక్తిగత వివరాలు ఎంపీడీఓ కు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వికలాంగులపెన్షన్ లు రీ వెరిఫికేషన్ పేరు తో మండలంలో 170 పెన్షన్ లు తొలగించచారన్నారు. తొలిగించిన వారందరూ అర్హులైన వికలాంగులు. కేవలం పెన్షన్లు తొలగించాలని దురుద్దేశం తో అర్హత శాతం తగ్గించి వారి పెన్షన్ లు తొలగించారన్నారు. పెన్షన్ లు తొలగించిన వారికి పునః పరిశీలన చేసి ప్రతి వికలాంగుడికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారితో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిసాశే _మన్నారు. కార్యక్రమంలో వికలాంగ మండల అధ్యక్షుడు ఎస్ కె బాబు, కొండారెడ్డి ,మస్తాన్ బాషా, మహ్మద్ గౌస్, ఖాజా మొయిద్దీన్, జరీన, పెంచలయ్య వికలాంగులు పాల్గొన్నారు.

రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలి

నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

పార్లమెంటులో రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలి ..... ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు రూరల్ మండలం 3వ మహాసభ నెల్లూరు రూరల్ మండల ంలోని సౌత్ మోపూరు గ్రామంలో ఎస్కె .అబ్దుల్లా అధ్యక్షతన జరిగింది. మహాసభలో పాల్గొన్న రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. శ్రీరాములు, మూలే వెంగయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దొడ్డి దారిన తీసుకువచ్చిన రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా గత సంవత్సరం ఢిల్లీలో దేశంలోని రైతాంగమంతా కదలి 13 నెలల పాటు ఆందోళన నిర్వహిస్తే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పిన మోడీ ప్రభుత్వం ఇంత వరకు రైతులకు కనీస మద్దతు ధర చట్టాన్ని చేయలేదని దీనితో రైతుల ఆత్మహత్యలు పునరావృత మవుతున్నాయన్నారు. కాబట్టి వెంటనే వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తేనే దీనికి పరిష్కారమన్నారు. మండల కార్యదర్శి పూడిపర్తి. జనార్దన్ మాట్లాడుతూ మండలంలోని రైతులకగ్రామాల లోని రైతుల పొలాలకు చెర్లో మ ట్టిని తోలుకునేందుకు రెవెన్యూ అధికారులు అనుమతించాలన్నారు.తదితర సమస్యలను పరిష్కరించాలనికోరారు. మహాసభ అనంతరం 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కె అబ్దుల్లా, పూడిపర్తి జనార్ధన్, సభ్యులుగా పి. మనోహర్, కే నర్సయ్య, జానా లక్ష్మీ ప్రసాద్,పి. ప్రభాకర్, పల్లవరపు శ్రీ నయ్య, గంగాల వెంకటరమణయ్య, గుడి రవీంద్ర పి వెంకటరమణయ్య, జమళ్ళ చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు. ఈ మహాసభలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొట్టి పాలెం చంద్రమౌళి, కేవీ పిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, ప్రజాసంఘాల నాయకులు ముత్యాల నాగ య్య శ్రీపతి వెంకయ్య, అట్లా అనిల్, బాలు ఆదిశేషయ్య పాదర్తి మస్తానయ్య అచ్చి అనంతయ్య, బి వెంకటసుబ్బయ్య, మరిమేసి కామాక్షయ్య పాదర్తి నారాయణ, పాదర్థి.మస్తాన్ పాల్గొన్నారు.

ప్రయివేటు స్థలాల్లో డ్రోన్ల వినియోగం తప్పు కాదా..

ప్రజాశక్తి-కావలి.: అన్నవరం క్వారీ వద్ద మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు రెక్కీ నిర్వహించింది కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని అంతమొందించడానికేనని కూటమి నాయకులు తెలిపారు. బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరంలోని క్వారీ వద్దకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వస్తున్నారన్న సమాచారం

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అందుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి వారి అనుచరులను, ఇంటి మనుషులను, రౌడీ షీటర్ లను పురమాయించి డ్రోన్ల సాయంతో వెతకడం ప్రారంభించారన్నారు. ఎమ్మెల్యే ఎక్కడున్నాడో తెలిస్తే దాడి చేయడానికి సులభం అవుతుందని డ్రోన్లను వాడటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సిబ్బంది డ్రోన్లను కనిపెట్టి వారిని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. వారిని అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, పోలీసులకు కొందరు దొరకగా, మరికొందరు పారిపోవడం జరిగిందన్నారు. మైనింగ్ తవ్వకాలను తెలుసుకోవడానికి డ్రోన్ వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదమన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్ల వినియోగం తప్పు కాదా? అని ప్రశ్నించారు. హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కావలిలో ప్రశాంత వాతావరణ నెలకొనేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పొట్లూరు శ్రీనివాసులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి: కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డిపై వైసిపి మూకలు తలపెట్టిన హత్యాయత్నం కుట్ర బహిర్గతం కావడంతో అక్రమ మైనింగ్ అంటూ కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కట్టుకథలు వల్లిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. మండల కేంద్రమైన జలదంకిలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వైసిపి విష సంస్కృతిని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తీరుని దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో ప్రతాప్ కుమార్ రెడ్డికి వైసిపి మూకలకు ప్రజలు బుద్ధి చెప్పిన గుణపాఠం రాలేదని మండిపడ్డారు. 16 నెలల పాలనలో కావ్య కృష్ణారెడ్డి కావలిలో సాధించిన ప్రగతిని ప్రజాదారణను చూసి ఓర్వలేక హత్య రాజకీయాలకు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెర లేపారని ఆరోపించారు. అనంతరం ఎస్ఐ లతీఫున్నీసకు ఫిర్యాదు చేశారు. సమావేశంలో మహాదేవరెడ్డి, గోచిపాతల వెంకట రమణయ్య, చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు: మండల పరిధిలోని కూటమి నాయకులు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పై హత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. అల్లూరు టిడిపి కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బండి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి అన్నవరం క్వారీ వద్దకు వస్తున్నారన్న సమాచారం అందుకొని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు హత్యాయత్నానికి రెక్కీ నిర్వహించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి హింసాత్మక, విధ్వంసక ఆలోచనలు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరమంటు ఆయన ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అల్లూరు టిడిపి, అరగల రమణయ్య, పరంధామ రెడ్డి, సుదీర్ రెడ్డి, ఆట తిరుమల, పురిణి హరికష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య మెరుగునకు కృషిచేయాలి

ప్రజాశక్తి-మర్రిపాడు: స్థానిక ఎంపిడిఒ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సిఇఒ జె మోహన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్ టు డోర్ చెత్త సేకరణలో భాగంగా అల్లంపాడు గ్రామపంచాయతీని మర్రిపాడు లో కలిపామన్నారు.ప్రభుత్వం జిల్లాలోని 268గ్రామసెక్రటీలను పైలెట్ ప్రాజెక్ట్ కింద తీసుకోగా అందులో అల్లంపాడు పంచాయతీ ఉందన్నారు.అల్లంపాడులో ప్రతి రోజూ జరిగే చెత్తసేకరణపై ప్రజలనుండి కొంత సమాచారం సేకరించామన్నారు.ఆగస్టులో సరిగా చెత్త సేకరణ జరుగలేదని కొంతమంది ప్రజలు తెలిపారు.అందులో భాగంగా వెనుక బడిన గ్రామాన్ని డీపీఓ, సీఈఓ, ఎంపీడీఓ గ్రామాన్ని సందర్శించారు. అందులో భాగంగా అల్లంపాడుగ్రామాన్ని చూశారు.అల్లంపాడు గ్రామంలో చెత్త సేకరణ జరుగుతుంది. కానీ సచివాలయం పరిధిలో ని ఖాధర్పూర్ లో జరుగుట లేదన్నారు.పంచాయతీ కార్యదర్శిని అడుగగా వాస్తవానికి దగ్గరగా ఉందన్నారు.అక్టోబర్ నుండి పంచాయతీ రాజ్ కమిషన్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం లోని పంచాయతీలలో చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.మండల ప్రజలు తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు.

దోమలతో ప్రాణాలకు పెనుముప్పు

ప్రజాశక్తి-జలదంకి: దోమలతో ప్రాణాలకు పెనుముప్పు పొంచి ఉందని జలదంకి పిహెచ్సి వైద్య సిబ్బంది పేర్కొన్నారు. దోమల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన జలదంకి బస్టాండ్ సెంటర్లో విద్యార్థులతో కలిసి వైద్య సిబ్బంది ప్రదర్శన, నినాదాలు చేశారు. దోమల కాటు వల్ల మలేరియా,డెంగీ జ్వరం, మెదడువాపు వ్యాధి, బోధకాలు వ్యాధి, వ్యాప్తి చెందుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మురుగునీటి నిల్వలు ఉన్నచోట వ్యాధులకు సంబంధించిన దోమలు వ్యాప్తి చెందాయన్నారు. దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టకుంటే ప్రజా ప్రాణాలకు పెను ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించాలని, పరిసరాలను ంపరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

ఆదరణ కేంద్రంలో భోజనాలు పంపిణీ

ప్రజాశక్తి- బిట్రగుంట: బోగోలు మండలం, అల్లిమడుగు పంచాయతీకి చెందిన రావినూతల రాము, కుమారి ప్రియాన్ని పుట్టినరోజు సందర్భంగా బోగోలు మండలం కరనూతల గ్రామం ముంగమూరు రోడ్డు జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ లోని ఆదరణ కేంద్రంలోని అనాథలకు భోజనాలు, పండ్లు ,స్వీట్లు ను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి.ఎన్.ఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల్లా మాట్లాడుతూ మంచి మనసుతోటి పుట్టినరోజు కార్యక్రమాన్ని ఆధునిక అందులో జరుపుకున్నం దుకు వారి కుటుంబ సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు.సందర్భంగా ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రి మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలోని అనాథలను గుర్తించి వారి కుటుంబ సభ్యులు లాగా వారితో కలిసి పుట్టిన రోజు జరుపుక ఆనందంగా ఉందని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరుపాడు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, ఫిరోజ్ రాము, తదితరులు పాల్గొన్నారు.

మాకు రక్షణ కల్పించి న్యాయం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు ఎడ్యుకేషన్: ప్రేమించి పెళ్లి చేసుకున్న తమకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని, పి.అఖిల్, కే.భవ్యలు కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భవ్య మాట్లాడారు. తమ స్వగ్రామం కందుకూరు అని, తాము సుమారు 6 సంవత్సరాల నుంచి ప్రేమిం చుకున్నామని తెలిపారు. తమ ప్రేమ విషయం తల్లిదండ్రులకు తెలియజేస్తే వాళ్లు అంగీకరించలేదని తెలిపారు. దాంతో తాము ఇద్దరం ఈ సంవత్సరం జూలైలో హైదరాబాదులోని ఆర్యసమాజ్ కు వెళ్లి పెళ్లి చేసుకున్నామని తెలిపారు. మేమిద్దరం కలిసి జీవనం కొనసాగిస్తామని పోలీసుల సమక్షంలో, తమ తల్లిదండ్రులకు తెలియజేశామని తెలిపారు. అయినప్పటికీ తమ బంధువులైన పలువురు, తమకు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని తెలిపారు. తనను, తన భర్తని చంపివేస్తామని, ఎవరెవరో తెలియని వ్యక్తులు తమ ఫోన్లకు కాల్స్ చేసి బెదిరిస్తున్నారని తెలిపారు. అధికారులు తమకు రక్షణ కల్పించి, న్యాయం చేయాలని కోరారు.

ఇండియన్ గ్యాస్ కోసం తిప్పలు...

ప్రజాశక్తి-ఉదయగిరి: ఏజెన్సీలు మారుతున్నాయే తప్ప ఇండియన్ గ్యాస్ సిలిండర్లు అందక లబ్ధిదారులకు తిప్పలు తప్పడం లేదని లబ్ధిదారుడు ఆవుల రోశయ్య యాదవ్ పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉండడంతో సకాలంలో లబ్ధిదారులకు అందజేస్తూ సిబ్బంది అందుబాటులో ఉన్నారని ఇప్పుడు బుకింగ్ చేసి నాలుగు నెలలు గడుస్తున్న గ్యాస్ అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుబాటులో ఉదయగిరిలో ఉండేలా చూడాలని కోరారు.

రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయండి

ప్రజాశక్తి-బిట్రగుంట: సాధారణ తనిఖీల్లో భాగంగా బిట్రగుంట రైల్వే స్టేషన్ కు విచ్చేసిన విజయవాడ డివిజనల్ మేనేజర్ మోహిత్ సోనాంకి బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నూరుద్దీన్. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధక్షులు నూకసాని శ్రీనివాసులు అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి బిట్రగుంట లోని రైల్వే సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నూరుద్దీన్ మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే స్టేషన్ లో జన శతాబ్ది, ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ లకు హాల్టింగ్ కల్పించాలని కోరారు. కరోనా సమయంలో ఆగిపోయిన రైళ్లకు క్రూ చేంజింగ్ రైలు డ్రైవర్లు, గార్డులు డ్యూటీ మారే ప్రక్రియ ఉండడం కారణంతో అనధికారికంగా ఆగుతున్న రైళ్లను అధికారికంగా స్టాపింగ్ ఇస్తే బిట్రగుంట రైల్వే స్టేషన్ ఆదాయం పెరుగుతుందని తెలిపారు. బిట్రగుంట లో ఉన్నటువంటి 600 ఎకరాల రైల్వే స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశామని అందుకు ఆయన సానుకూలంగా స్పందించిన బిట్రగుంటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ లో స్టేషన్ మాస్టర్ కార్యాలయం, క్రూ చేంజింగ్ డిపో, రన్నింగ్ రూమ్, వివిధ విభాగలను తనిఖీలు నిర్వహించారు. రన్నింగ్ రూమ్ వద్ద మొక్కలను నాటారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి జి ,గోవిందరాజులు, జై భీమ్ అంబేద్కర్ బోగోలు, మండల నాయకులు బత్తుల రవిచంద్ర, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్.కె, జలీల్, అహ్మద్ బాషా, కృష్ణ, గ్రామస్తులు, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవ కార్యక్రమం

ప్రజాశక్తి-కలిగిరి : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా కలిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి. కారిణి డాక్టర్ బిజం గీతారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శాస్త్రం లో నోబెల్ బహుమతి పొందిన డాక్టర్ సర్ రోనాల్డ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని విస్తతంగా పరిశోధన చేసి తెలియజేశారు. మలేరియా వ్యాధి నివారణ పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ , ప్రయివేట్ స్కూల్స్‌లో ఆల్బెండజోల్ మాత్రలను మాపప్ డే సందర్భంగా మింగించారు. ఈ నెల 12వ తేదీ జరిగిన కార్యక్రమంలో హాజరు కాని పిల్లలకు ఈరోజు స్కూల్స్ కి వెళ్లి ఆరోగ్య సిబ్బంది మాత్రలను మింగించారు. ఆ కార్యక్రమంలో సిహెచ్ఓ సాయి లక్ష్మి, పి హెచ్ ఎన్ ఫ్ ఎస్ మేరి, ల్యాబ్ టెక్నీషియన్ తిరుపతిరావు, సూపర్ వైజర్, సిబ్బంది పి హెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీఓ పి. ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులతో ఎంపీడీ ఓ మాట్లా డుతూ... నిరక్షరాస్యులను అక్షరా సులుగా మార్చుటకు ఈ ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

అక్షర ఆంధ్ర అద్భుత అవకాశం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : నిరక్షరాస్యుల జీవితాలలో వెలుగులు నింపడానికి మనకు లభించిన అద్భుత అవకాశం అక్షర ఆంధ్ర అని ఎంపీడీఓ ఎం. నారాయణరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం ఎంపీడీవో కార్యాలయంలో "అక్షర ఆంధ్ర" కార్యక్రమం పై బుధవారం సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయంత్రం నాలుగు నుండి ఏడు గంటల వరకు అక్షరాస్యత కేంద్రాలు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో ఎంఈఓ ఎం.దిలీప్ కుమార్, సచివాలయ సిబ్బంది,కమ్యూనిటీ మొబిలైజర్లు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-సంగం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇన్చార్జి వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఖాదర్ వలీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రపంచ దోమల నివారణా దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలోసంఘం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అశోక్, సూపర్వైజర్ స్టాఫ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకునేలా ఆయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో శారద అన్నారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం కోవూరు, కొడవలూరు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ ఆయాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో కార్యాలయ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ మహమ్మద్ నవాజ్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ షేక్ అఫ్రోజ్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలోఅడ్మిషన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరమునకు అడ్మిషన్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సి ల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారిఆదేశాల ప్రకారం బుధవారం ప్రారంభమయ్యాయి. బి.ఎస్.సి మ్యాథమెటిక్స్, బొటని, డైరీ సైన్స్, కంప్యూటర్ సైన్స్, బి.వొకేషనల్ ఆక్వా కల్చర్, బి.ఎ పొలిటికల్ సైన్స్, బి.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సులలో చేరే విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తో కళాశాలకు హాజరు కావలెను. అడ్మిషన్స్ ఆఖరితేది 26/08/2025. వివరములకు కళాశాల ప్రిన్సిపల్ డా.పి.సుబ్రహ్మణ్యం నాయుడును సంప్రదించ వలెను.

వయోవృద్ధులను గౌరవిద్దాం

ప్రజాశక్తి-కావలి.: సమాజంలో వయోవృద్ధులసంరక్షణ , పోషణ సామాజిక బాధ్యత అని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాల కొండా రెడ్డి కోరారు. బుధవారం జాతీయవయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. వయోవృద్ధులను గౌరవించి, వారి అనుభవాలను , విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాద్యత మనపై ఉంది, అని అన్నారు . వృద్ధుల పోషణ , సంరక్షణ కోసం 2007 లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకుం దన్నారు.వృద్ధులను నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే, వారికి మూడు నెలలు జైలు, లేదా ఐదు వేలు రూపాయలు జరిమానా విదిస్తారని తెలిపారు .నిరాదరణ కు గురైన వృద్ధులు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు. బిడ్డలు, తల్లిదండ్రులను, వృద్ధులను గౌరవించి ఆదరించాలని కోరారు.

జాబితాను పరిశీలిస్తున్న అధికారి

ఓటర్ జాబితాలో జాగ్రత్తలు

ప్రజాశక్తి-ఉదయగిరి: ఓటర్ జాబితాకు తగ్గట్లుగా ప్రజలు ఎంతమంది ఉన్నారు అనే విధంగా వాటర్ జాబితాను తయారు చేయాలని ఎన్నికల అధికారి మురళి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎనిమిది మండలాల తహశీల్దార్ డిప్యూటీ ఎన్నికల డిటి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 మందికి 75శాతం మంది ఉండేటట్లు ఓటర్లు జాబితాను తయారు చేయాలన్నారు. ముఖ్యంగా బిఎల్వోలు స్త్రీలు కన్నా పురుషులు ఎంతమంది ఉండాలో శాతం కు తగ్గకుండా త్వరితగతిన ఓటర్లు జాబితాను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా బిఎల్వోలకు తప్పనిసరిగా ఐడి కార్డులు ఉండాలన్నారు. అందుకు తగ్గట్టుగా ఐడి కార్డుల ఏర్పాట్లు చేస్తున్నట్లు వారి నుండి ఐడి నెంబర్లను సేకరిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో చేసిన ఓట్ల జాబితాను ప్రస్తుతం చేసే ఓటర్ జాబితాలపై సిబ్బంది వివిధ రాజకీయ నాయకుల నుండి ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఆర్ఓ ఎల్. రామ్మోహన్, 8 మండలాల తహసిల్దార్ లు డిప్యూటీ తహశీల్దార్ లు ఎలక్షన్ డీటీలు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సాంకేతిక టెక్నాలజీ ని రూపొందించి ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నెల్లూరు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నం నాగరాజు అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చేవూరు శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నం నాగరాజు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అతి పిన్న వయస్సులోనే భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సాంకేతిక టెక్నాలజీని రూపొందించి ఐటి రంగాన్ని ప్రవేశపెట్టి యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. దేశంలో యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పించే అవకాశం కూడా తీసుకొచ్చారని, పోలియో వ్యాధికి వ్యాక్సిన్ తీసుకొచ్చి ఎంతో మందిని పోలియో బారిన పడకుండా కాపాడినటువంటి గొప్ప మహనీయులన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి పెంచలయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, జె సుధాకర్ తదితరులు ఉన్నారు.